నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగుళాంబ గద్వాల

శుక్రవారం 3 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 3, 2023 | JOGULAMBA GADWALA | పేజీలు PAGES : 12


అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణకు వేళైంది. శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నది. ఈ నేపథ్యంలో నామినేషన్ల పర్వం మొదలు కానున్నది. 9వ తేదీన దివ్యమైన ముహూర్తం ఉండడంతో ఆ రోజు పెద్ద ఎత్తున వేసేందుకు ఫిక్స్ అయ్యారు. అభ్యర్థుల జాతక బలం మేరకు తేదీలు, టైం మేరకు మంచి ఘడియలు చూసుకుంటున్నారు. మరికొందరు సెంటిమెంట్ ప్రకారం వేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఒక్కొక్కరూ నాలుగైదు సెట్లు దాఖలు చేసే అవకాశం ఉన్నది. 10 వరకు స్వీకరించి.. 13న పరిశీలన చేసి, 15వ తేదీ వరకు ఉపసంహరణకు ఈసీ గ డువు విధించింది. 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ ప్రక్రియ కొనసాగనున్నది. ఇప్పటికే ఆయా నియోజకవర్గాలకు ఈవీఎంలు చేరగా.. ఆయా జిల్లాల కలెక్టర్లు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 3,021 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు అధికారులు గత ఎన్నికలకంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 517 పోలింగ్ కేంద్రాలు (107 సమస్యాత్మకం), నాగర్‌కర్నూల్‌లో 817 (276 సమస్యాత్మకం), వనపర్తిలో 541 (302 సమస్యాత్మకం), నారాయణపేటలో 553 (212 సమస్యాత్మకం), జోగుళాంబ గద్వాల జిల్లాలో 593 పోలింగ్ కేంద్రాలు (306 సమస్యాత్మకం) ఏర్పాటు చేశారు.
ఇకపై అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి పైసా , లెక్కా పత్రమంతా అధికారుల చేతుల్లోనే ఉండనున్నది.

- మహబూబ్‌నగర్, నవంబర్ 2
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# నామినేషన్లకు వేళాయే..

- నియోజక వర్గాలకు చేరిన ఈవీఎంలు
- సర్వం సిద్ధం చేసిన ఆయా జిల్లాల కలెక్టర్లు
- అభ్యర్థుల లెక్కాపత్రమంతా ఇక ఆఫీసర్ల చేతుల్లో..

వివరాలు 4లో..

- నేడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల
- అభ్యర్థుల నామినేషన్ల దాఖలు షురూ..
- స్వీకరించనున్న రిటర్నింగ్ ఆఫీసర్లు
- 10 వరకు స్వీకరణ.. 13న పరిశీలన
- 15న ఉపసంహరణకు గడువు
- 9న నామినేషన్లకు శుభ ముహూర్తం
- 30న పోలింగ్.. డిసెంబర్ 3న ఫలితాలు






నేతువానిపల్లి తండాలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న గిరిజనులు

## పదవి కోసమే పార్టీ ఫిరాయింపులు

వివరాలు 8లో..

- కులాల మధ్య చిచ్చుపెట్టేటోళ్లను నమ్మొద్దు
- తండాలను పంచాయతీలుగా మార్చింది సీఎం కేసీఆరే..
- కాంగ్రెస్‌కు ఓటేస్తే పథకాలకు రాంరాం..
- ప్రజలు మరోసారి ఆలోచించి ఓటెయ్యాలి
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- మల్దకల్ మండలంలో విస్తృతంగా ప్రచారం
- మంగళ హారతులతో స్వాగతం పలికిన గిరిజన మహిళలు

కొంతమంది కేవలం పదవుల కోసం పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆరోపించారు. గతంలో బీర్‌ఎస్‌లో పదవి అనుభవిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించిన వారే నేడు తల్లిలాంటి పార్టీని వీడి ఆ సర్కారునే విమర్శించడం సిగ్గుచేటన్నారు. గురువారం మల్దకల్ మండలంలోని బూడిదపాడు, అమరవాయి, సద్దలోనిపల్లి, మంగంపేట, అడవిరావుల చెర్వు, నేతువానిపల్లి తండా, ఉల్గెపల్లి, మేకలసోంపల్లి, దాసరిపల్లి, బిజ్వారం గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు, గ్రామస్తులు పూలమాలలు, గజమాలలతో సత్కరించగా మహిళలు, చిన్నారులు ఎమ్మెల్యేకు తిలకం దిద్ది స్వాగతం పలికారు.

- మల్దకల్, నవంబర్ 2

## సీసీఎస్ సీఐపై హత్యాయత్నం



- పాలమూరులో కత్తితో దాడికి పాల్పడిన కానిస్టేబుల్
- భార్యతో వివాహేతర సంబంధమే కారణం

IV




అలంపూర్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

8

## పంపిణీ సక్రమంగా చేపట్టాలి

- నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ
- ఉదయం 11నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు..
- అభ్యర్థులు తప్పులు దొర్లకుండా చూసుకోవాలి
- అలంపూర్‌లోని స్ట్రాంగ్‌రూం, పోలింగ్ కేంద్రాలను పరిశీలించి కలెక్టర్ క్రాంతి

## మహిళలు మౌనం వీడాలి

- వేధింపులను నిర్భయంగా తెలపాలి
- మహిళలను వేధిస్తే కఠిన చర్యలు
- షీ టీం సేవలపై నెలవారీ సమీక్షలో ఎస్పీ రితిరాజ్

8




షీటీం ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు